# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ

## టెండర్ ప్రకటన

నెం.పి4/797(01)/2026-DPTO/NTR

డి.పి.టి.ఓ.వారి కార్యాలయం, NTR జిల్లా,
విజయవాడ, తేది:27.05.2026.

APPTD (APSRTC), N.T.R. జిల్లా లోని, విజయవాడ, ఆటోనగర్, తిరువూరు మరియు పి.యన్.బి.ఎస్.-విజయవాడ లో ఈ క్రింది తెలిపిన పనులు కాంట్రాక్టు పద్ధతిలో చేయుటకు సంబంధిత పనిలో రెండు సంవత్సరములు అనుభవము కలిగిన పేరు గాంచిన ఫరంల నుండి టెండర్లు కోరబడుచున్నవి.

| క్రమ సంఖ్య | పని వివరములు | చెల్లించ వలసిన ధరావత్తు సొమ్ము (ఇ.యం.డి. రుసుము) (రూ) |
|---|---|---|
| 1 | ఏ.సి బస్సు లలో దుప్పట్లు, బెడ్ షీట్లు, దిండు కవర్లు మరియు కర్టెన్లను మెషిన్లు ఉపయోగించి ఉతుకుట, శుభ్రపరుచుట, ఇస్త్రీ చేసి, కవర్లలో ఉంచి సరఫరా చేయుటకు. | 50,000/- |
| 2 | పండిట్ నెహ్రు బస్సు స్టేషన్, విజయవాడ (PNBS-VJA) లో గల APSRTC డ్రైవర్ ల రెస్ట్ రూమ్, TSRTC డ్రైవర్ ల రెస్ట్ రూమ్ మరియు గెస్ట్ హౌసుల లోని దుప్పట్లు, బెడ్ షీట్లు, దిండు కవర్లు శుభ్ర పరచుట, ఇస్త్రీ చేసి సరఫరా చేయుట. | |

01. కాలపరిమితి :- కాంట్రాక్టు కాలపరిమితి రెండు సంవత్సరములు, పని తీరును బట్టి మరియొక 1 సం. పొడిగించబడును.

02. నియమ నిబంధనలతో కూడిన టెండరు దరఖాస్తు ఫారములు డి.పి.టి.ఓ., APPTD (APSRTC), N.T.R జిల్లా, విజయవాడ వారి కార్యాలయము లో ఉదయం గం.10.30 ని||ల.నుండి సాయంత్రం గం. 16.00 గంటల మధ్య తేది.30.05.2026 నుండి 10.06.2026 వరకు ఆఫీసు పని వేళలలో దరఖాస్తు ఖరీదు రూ. 1,770/- (18% జి.ఎస్.టి. తో కలిపి) చెల్లించి పొందవచ్చును.

03. ధరావత్తు సొమ్ము Rs.50,000/- ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి డి.డి.ని PTD, GOVT. OF A.P., VIJAYAWADA A/c No. 00000041318687907 వారి పేరు మీద పొంది టెండరు ఫారముతో జత చేయవలెను.

04. సీలు వేసిన టెండరు దరఖాస్తులను తేది 11.06.2026 న మధ్యాహ్నం 02.00 గంటల లోపు డి.పి.టి.ఓ., APPTD (APSRTC), N.T.R జిల్లా, విజయవాడ వారి కార్యాలయము నందు ఏర్పాటు చేయబడిన టెండరు బాక్స్ నందు వేయవలెను. సీలు వేయబడిన టెండర్లు అదే రోజు అనగా తేది.11.06.2026 మధ్యాహ్నం 03.00 గంటలకు టెండరు దార్ల సమక్షములో తెరువబడును.

(త్రిప్పి చూడుము ..)

05. కాంట్రాక్ట్ పొందిన టెండరు దారుడు జి.ఎస్.టి. కోడ్ కలిగియున్నచో ప్రతి నెలా కాంట్రాక్టు విలువ మొత్తము పై జి.ఎస్.టి. కట్టవలెను. ఆ విధముగా కట్టిన జి.ఎస్.టి. విలువను తిరిగి పొందగోరిన యెడల సదరు జి.ఎస్.టి. రశీదు నకలు నెలవారీ క్లెయిమ్ తో జతపరచవలెను మరియు కాంట్రాక్టు విలువ పై జి.ఎస్.టి. టి.డి.ఎస్. 2% (సి.జి.ఎస్.టి.-1%, ఎస్.జి.ఎస్.టి.-1%) మినహాయించబడును.

06. టెండరు ఫారము ఎవరి కొరకు తీసుకున్నారో వారి పేరు మీద వేయవలెను.

07. ఏ క్షణమునందైన ఏ కారణము తెలుపకయే టెండరు రద్దు చేయుటకు లేదా తిరస్కరించుటకు టెండరు కమిటీకి అధికారము కలదు.

08. టెండరు పొందినవారి ఇ.యం.డి. రుసుము సెక్యూరిటి డిపాజిట్ గా మార్చబడును.

**డి.పి.టి.ఓ.** APPTD (APSRTC)

**ఎన్.టి.ఆర్. జిల్లా,విజయవాడ**

దీని నకలు ఈ క్రింది వారికి తగు సమాచారము నిమిత్తము పంపడమైనది.

1. ఎన్.టి.ర్./కృష్ణా జిల్లా లోని అన్ని డిపో మేనేజర్లకు/పండిట్ నెహ్రు బస్ స్టేషన్ నోటీసు బోర్డులకు
2. మండల రెవెన్యూ ఆఫీసర్(అర్బన్), విజయవాడ వారికి
3. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎన్.టి.ర్. జిల్లా, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్, జోన్ -2, మరియు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్, పి. ఎన్. బి. ఎస్, విజయవాడ వారికి
4. ఎస్.యం.ఓ, సి.బి.ఎస్. DISPENSARY విజయవాడ వారికి
5. డి.పి.టి.ఓ. ఏ.పి.యస్.ఆర్.టి.సి, ఎన్.టి.ర్. జిల్లా, విజయవాడ కార్యాలయాము వారి నోటీసు బోర్డులలో వేసి తగు ప్రచారము ఇవ్వవలసినదిగా కోరడమైనది.